బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

వాంకిడి, ఏప్రిల్ 29: మండలంలోని నవేగాం గ్రామ పంచాయతీలోని టూకీగూడ గ్రామంలో సోమవారం అధికారులు బాల్యవివాహాన్ని అడ్డుకున్నారు. టోకిగూడ గ్రామంలో బాల్యవివాహం నిశ్చయమైనట్లు తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ గ్రామానికి వెళ్లి ఇరువురి కుటుంబ సభ్యులకు బాల్యవివాహంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లత, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, సోషల్‌వర్కర్ ప్రవీణ్‌కుమార్, ఉస్మాన్, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులు విధులను సమర్థవంతంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, ఏప్రిల్ 29: లోక్‌సభ ఎన్నికలు-2024లో సెక్టార్ అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్‌రావు, ఆర్డీవో సురేష్‌తో కలిసి సెక్టార్ అధికారులు, తహసీల్దార్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిధిలోని ప్రతిపోలింగ్ కేంద్రాన్ని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఆయా పోలింగ్‌కేంద్రాల్లో వసతులపై పర్యవేక్షించాలని, తాగునీరు, ఫ్యాన్లు, తదితరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాల కమీషన్ కార్యక్రమంలో సెక్టార్‌అధికారులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి, రెండో ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తైందన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ఈవీఎంల కమీషన్ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించి ప్రతి ఈవీఎం పనితీరును పరీక్షించాలని తెలిపారు. ఓటరు స్లిప్పులు ఓటర్లకు అందజేసే విధంగా చూడాలని, షాడో పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన వసతులపై సంబంధిత అధికారులు వసతులు కల్పించే విధంగా చూడాలని తెలిపారు. ప్రతి పోలింగ్‌కేంద్రంలో ఫర్నీచర్ సరిపడా ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు ఎన్నికల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.

వేసవికాలం పూర్తయ్యే వరకు తాగునీటి సరఫరాకు చర్యలు

ఆసిఫాబాద్: వేసవి కాలంపూర్తయ్యే వరకు ప్రతిఇంటికి నిరంతర తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంక టేష్ దోత్రే అన్నారు. సోమ వారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ విభా గం అధికారులు, ఇతర అధికారులతో వేసవిదృష్ట్యా తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తయ్యేవరకు ప్రతిఇంటికి నిరంతరాయంగా తాగునీటి నీటిసర ఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మారుమూలగ్రామాలు, ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు. సమావేశంలో గ్రామీణ నీటిపారుదలశాఖ ఈఈ వెంకటపతి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

రెబ్బెన: అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎంపిక చేసిన అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా అధికారులు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ, ఎడవెల్లిలోని అమ్మఆదర్శ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుదీకరణ, తాగునీరు, మూత్రశాలలు, సచివాలయాలు, అదనపుతరగతి గదులు మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కనీసవసతులు ఉండేట్లు చూసుకోవాలన్నారు. మే13 జరుగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున పోలింగ్‌కేంద్రాల్లో తాగునీరు, ఫ్యాన్లు, విద్యుత్‌సరఫరా, నీడ, మూత్రశాలలు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ఎన్నికల శాతం పెంచాలన్నారు. ప్రతిఒక్క ఓటరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విధులపట్ల సిబ్బంది అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

లెక్క తేలింది!



- ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికల బరిలో 12 మంది అభ్యర్థులు
- నామినేషన్ ఉప సంహరించుకున్న స్వతంత్ర అభ్యర్థి రాథోడ్‌రాజు
- ప్రధాన పార్టీలకు తప్పిన రెబల్స్ గుబులు ● సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు మద్దతుపై అనుమానాలు ● ప్రచారంతో మరింత స్పీడును పెంచిన అభ్యర్థులు
- గెలిచేందుకు వ్యూహాలకు పదును పెడుతున్న పార్టీలు

ఆదిలాబాద్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు2024 నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల లెక్క తేలిపోయింది. ఆదిలాబాద్ లోక్‌సభ పార్లమెంట్ నియోజకవర్గానికి మొత్తం23మంది అభ్యర్థులు, 42నామినేషన్ సెట్లను దాఖలుచేశారు. నామినేషన్ల పరిశీలనలో 13మంది అభ్యర్థుల నామినేషన్లకు మాత్రమే అధికారులు ఆమోదం తెలిపారు. మిగితా 10మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా లేక పోవడంతో తిరస్కరించారు. దీంతో 13మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియడంతో సోమవారం స్వతంత్ర అభ్యర్థి రాథోడ్‌రాజు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. లోక్‌సభ ఎన్నికల బరిలో 12మంది అభ్యర్థులు నిలిచినట్లు రిటర్నింగ్‌అధికారి ప్రకటించారు. 2019లోక్‌సభ ఎన్నికలబరిలో 16మంది అభ్యర్థులు పోటీలో నిలవగా ఈసారి అభ్యర్థులసంఖ్య తగ్గి 12కు చేరింది. ఇందులో వివిధపార్టీల అభ్యర్థులతోపాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ సారి అధికారుల పరిశీలనలో ఎక్కువగా స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లే తిరస్కరణకు గురయ్యాయి. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రధానపార్టీలతోపాటు ఇతర గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు ఎన్నికల బరిలోనిలిచారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం16 లక్షల 50వేల175మంది ఓటర్లు కాగా ఇందులో పురుషులు 804875, మహిళలు 845213, ఇతరులు 87 మంది ఓటర్లు ఉన్నారు. మే13న నిర్వహించే ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అవసరమైన ఏర్పాట్లను చేపడుతున్నారు. సోమవారం నియోజకవర్గాల వారీగా మైక్రోఅబ్జర్వర్స్ అధికారులను నియమించారు. ఆదిలాబాద్ 14మంది, బోథ్30 మంది, ఆసిఫాబాద్ 24మంది, సిర్పూర్ 16మంది, నిర్మల్30, ఖానాపూర్49, ముథోల్27 మొత్తం190మంది మైక్రో అబ్జర్వర్స్‌ను కేటాయించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిపోవడంతో ఇక అభ్యర్థులు గెలిచేందుకు పక్కాప్లాన్‌తో ముందుకెళ్తున్నారు. ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించిన అభ్యర్థులంతా మరింతస్పీడును పెంచుతున్నారు.

● పార్టీ అభ్యర్థులే ఫైనల్

ప్రధాన పార్టీలు ప్రకటించిన అభ్యర్థులే చివరకు ఎన్నికల బరిలో నిలిచారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చివరి వరకు ప్రయత్నాలు చేసిన కొంత మంది నేతలకు అవకాశం దక్కలేదు. దీంతో రెబల్స్‌గా లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచేందుకు పలువురు నేతలు ప్రయత్నాలు చేశారు. ముఖ్యంగా బీజేపీ సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావు మరో సీనియర్‌నేత మాజీఎంపీ రాథోడ్‌రమేష్ పోటీలో ఉంటామని ప్రకటించారు. అనుకున్నట్లుగానే రాథోడ్‌రమేష్ నామినేషన్ కూడా దాఖలు చేశారు. కానీ అధికారుల పరిశీలనలో ఆయన నామినేషన్ తిరస్కరణకు గురైంది. రాథోడ్‌రమేష్ ఉద్దేశ్యపూర్వకంగానే తప్పుడు నామినేషన్ వేశాడన్న ప్రచారం జరుగుతోంది.రాథోడ్ రమేష్ పోటీ నుంచి తప్పుకోవడంతో బీజేపీకి రెబల్స్ గుబులు తప్పింది. సీనియర్‌నేతలు పార్టీ అధిష్ఠానం బుజ్జగించడంతో సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావ్ కూడా పూర్తిగా సైలెంటైపోయాడు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఆత్రంసుగుణతోపాటు ఆత్రంభాస్కర్ కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఆయన నామినేషన్ కూడా తిరస్కరణకు గురైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ధరావత్‌నరేందర్ నామినేషన్ దాఖలు చేసిన పరిశీలనలో అధికారులు తిరస్కరించారు. ప్రధాన పార్టీలలో ఇద్దరు చొప్పున అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసిన చివరకు పార్టీ నిర్ణయించిన అభ్యర్థులే ఎన్నికల బరిలో నిలిచారు. దీంతో అన్ని పార్టీలకు రెబల్స్ అభ్యర్థుల ప్రమాదం తప్పింది.

● సోయం మద్దతు ఎవరికి...?

సిట్టింగ్ ఎంపీ సోయంబాపురావ్‌ను పార్టీ పక్కన పెట్టడంతో ఆయన కొంతకాలంగా తీవ్ర అసంతృప్తితో కనిపిస్తున్నారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఎన్నికల బరిలో ఉంటానని ఆయనే స్వయంగా ప్రకటించిన అదిసాధ్యం కాలేదు. రెబల్స్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు సోయం ఆసక్తిని చూపించ లేదు. పార్టీ అధిష్ఠానం పెద్దల ఒత్తిళ్లు పెరగడంతోనే ఆయన వెనక్కి అడుగువేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల హడావిడి మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు సోయం బీజేపీ కార్యక్రమాలు, అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేపట్టడం లేదు. దీంతో ఆయన మద్దతు ఎవరికన్నదే ప్రశ్నార్థకంగా మారింది. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌అభ్యర్థులంతా ఆదివాసీలే కావడంతో ఆయన ఎవరికి మద్దతునిస్తారన్నదే రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముందు నుంచి బీజేపీ అభ్యర్థి గోడంనగేష్ సోయంకు రాజకీయ శత్రువుగానే మారారు. గత లోక్‌సభ ఎన్నికల్లో గేడంనగేష్ పై ఆయన ఘన విజయం సాధించారు. ఆదివాసీల ఉద్యమసమయంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రంసక్కుతో సోయంకు సత్సంబంధాలు ఎక్కువగానే ఉన్నాయి. ఈ ఇద్దరు నేతలే ఆదివాసీ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆత్రంసక్కు వైపే ఆయన ఎక్కువగా ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. పార్టీఅభ్యర్థికి మద్దతు ఇవ్వడం అనుమానమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు వీరే..

1. ఆత్రంసుగుణ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సీ)
2. ఆత్రంసక్కు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)
3. గోడంనగేష్, భారతీయ జనతాపార్టీ
4. మాలోతు శ్యామ్‌లాల్‌నాయక్, అలయన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ
5. రాథోడ్‌సుభాష్, ఇండిపెండెంట్
6. మేస్రం గంగాదేవి , ధర్మసమాజ్‌పార్టీ
7. గేడంసాగర్, ఇండియా ప్రజాబంధు పార్టీ
8. కొడప వామన్‌రావు, గొండ్వానా దండకారణ్య పార్టీ
9. భుక్యజైవంత్‌రావు, స్వతంత్ర అభ్యర్థి
10. నునావత్‌తిరుపతి, విద్యార్థుల రాజకీయ పార్టీ
11. చాహన్‌సుదర్శన్, అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
12. జంగుబాపు మేస్రం, బహుజన సమాజ్ పార్టీ

జిల్లాల వారీగా ఓటర్ల వివరాలు

జిల్లా పేరు	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఆదిలాబాద్	222306	234135	09	456450
నిర్మల్	355259	382107	50	737416
ఆసిఫాబాద్	227310	228971	28	456309
మొత్తం	804875	845213	87	1650175

అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలి

● ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఖర్చు పరిశీలకుడు వివేకానంద్ రాజేందర్ జదావర్



మాట్లాడుతున్న వివేకానంద్ రాజేందర్ జదావర్

సిర్పూర్(టి), ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికలు 2024లో భాగంగా నామినేషన్ ప్రక్రియ ముగిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ప్రారంభమవుతున్నవేళ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకుడు వివేకానంద రాజేంద్ర జదావర్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేటలోని అంతర్‌జిల్లా చెక్‌పోస్టు, హుడ్కిలి అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులను జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్‌రావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివేకానంద రాజేంద్ర జదావర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రి య ముగిసి ప్రచార కార్యక్రమాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఆదిలాబాద్(ఎస్టీ) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జిల్లాలోని సిర్పూర్(001), ఆసిఫాబాద్(005) నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణకు ఫ్లయింగ్, స్టాటిస్టికల్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు వీడియోపరిశీలన తదితర సిబ్బందిని నియమించి పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తామన్నారు. బ్యాంకు మొత్తంలో జరిగే లావాదేవీలపై బ్యాంకుఅధికారులు ఎప్పటికప్పుడు పైఅధికారులకు సమాచారం అందించాలన్నారు. ఆదాయపన్నుశాఖ అధికారులు బ్యాంకుల్లో జరిగే పదిలక్షల లావాదేవీలపైనిఘా పెట్టాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించకుండా కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలన్నారు. విధినిర్వహణలో ఏమైనా సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పైఅధికారుల దృష్టికితీసుకు రావాలన్నారు. జిల్లాలోఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం..

ఆసిఫాబాద్: ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఖర్చుల పరిశీలకుడు వివేకానంద రాజేంద్ర జదావర్ సోమవారం పోలీసు పరిశీలకుడు రాజేష్‌కుమార్ సక్సెనా, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ సురేష్‌కుమార్‌తో కలిసి మోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలపై పోలీసు అబ్జర్వర్ సమీక్షా సమావేశం



రాజేష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పోలీసు అబ్జర్వర్ రాజేష్‌కుమార్ సక్సెనాకు సోమవారం ఎస్పీ సురేష్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాపోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలీసు అబ్జర్వర్ సమీక్షా సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ముందు రోజు, ఎన్నికలరోజు, స్ట్రాంగ్‌రూంకేంద్రం వద్ద బందోబస్తు, భద్రతఏర్పాట్లకు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సందర్భంగా తీసుకుంటున్న చర్యలను ఎస్పీ ఆయనకు వివరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా ట్రబుల్ మాంగర్స్‌ను బైండోవర్, రౌడీషీటర్స్‌కు కౌన్సెలింగ్ చేశామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించామన్నారు. అనంతరం ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్‌పోస్టును అబ్జర్వర్ తనిఖీ చేశారు.

వడదెబ్బతో యువకుడి మృతి



రవి(ఫైల్)

బెజ్జూరు, ఏప్రిల్ 29: మండలంలోని ఎల్పల్లి గ్రామానికి చెందిన రవి(22) సోమవారం వడదెబ్బతో మృతిచెందాడు. మృతుడు ఆదివారం సమీప బంధువుల ఇంట్లో వివాహానికి హాజరయ్యాడు. ఎండతీవ్రతకు సాయంత్రం అస్వస్థతతోపాటు కొద్దిపాటి జ్వరం వచ్చింది. సోమవారం తీవ్రఅస్వస్థతు గురికావడంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ పట్టణానికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. రవి కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడు మృతి

కాగజ్‌నగర్ టౌన్, ఏప్రిల్ 29: కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం2పై సోమవారం గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందినట్టు రైల్వేహెడ్‌కానిస్టేబుల్ సురేష్‌గౌడ్ తెలిపారు. వృద్ధుడి వయస్సు 85సంవత్సరాలు ఉంటుందని, వడదెబ్బతో మృతి చెందాడా..? లేక మరేదైనానా అనేది తేలాల్సిఉందన్నారు. ప్రస్తుతం మృతదేహాన్ని సిర్పూరు(టి) సివిలాసుపత్రి మార్చురికి తరలించినట్టు వివరించారు. ఆచూకి తెలిసిన వారు సెల్‌నెంబరు 8712658596, 9948481902ను సంప్రదించాలన్నారు.

చోరీ కేసులో పురోగతి

● పోలీసుల అదుపులో నిందితుడు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 29: కాగజ్‌నగర్‌లో వరుస దొంగతనాలకు పాల్పడిన దొంగను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. కాగజ్‌నగర్ మున్నీ బార్‌అండ్‌రెస్టారెంటులో రూ.3లక్షలు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. బార్ అండ్ రెస్టారెంటులోకి రాకముందు బయట ముఖానికి గుడ్డ కట్టుకొని చోరీకి చేసినట్టు పక్కనున్న దుకాణంలోని సీసీ కెమెరాలో రికార్డు అయింది. వీటి ఆధారంగా, రెస్టారెంటులోని సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు విచారణ ప్రారంభిం చారు. దొంగ కాగజ్‌నగర్ నవ్‌గాం బస్తీకి చెందిన వాసిగా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మొత్తానికి చోరీని చేదించడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

దహెగాం, ఏప్రిల్ 29 : దహెగాం మండలంలోని ఇట్యాల గ్రామంలో సోమవారం బీజేపీ ఎంపీఅభ్యర్థి నగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీజిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్‌అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు తిరుపతి, ఎంపీటీసీ తిరుపతి పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

సిర్పూర్(టి): మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ గురుదాస్ బీఎస్పీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, జడ్పీటీసీ నీరేటిరేఖ, మహేష్, మారుతి, బాలాజీ, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తాంజనేయస్వామి ఆలయానికి భూమిపూజ

రెబ్బెన, ఏప్రిల్ 29: రెబ్బెన మండలం నక్కలగూడలో సోమవారం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయానికి భూమి పూజను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఉపాధి పనులు

దహెగాం, ఏప్రిల్ 29: మండలంలోని పలుగ్రామ పంచాయతీల్లో ఉపాధిహామీపనులు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని 24గ్రామపంచాయతీల్లో కలిపి మొత్తం 7500ఉపాధి కూలీలు పనులకు వెళ్తున్నట్లు ఎంపీడీవో రాజేందర్ తెలిపారు. సోమవారం మండలంలోని దేవులగూడ, గ్రామానికిమట్టిరోడ్డు పనులు చకచక సాగుతున్నాయి. ఈమట్టి రోడ్డుపూర్తైతే పంటచేలకు వెళ్లేందుకు సౌకర్యం కలుగుతుందని రైతులు సంతోషంవ్యక్తం చేశారు.

మద్యం దుకాణాలపై దాడులు

కాగజ్‌నగర్, ఏప్రిల్ 29: పట్టణంలోని మద్యం దుకాణాలపై సోమవారం స్టేట్‌టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులు నిర్వహించారు. పట్టణంలోని ఐదు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. మద్యం అధికధరలఅమ్మకాలపై అడిగితెలుసుకున్నారు. అనంతరం మండలంలోని మద్యందుకాణాలను కూడా తనిఖీ చేశారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

లింగాపూర్, ఏప్రిల్ 29: సీఎం సభను విజయవంతం చేయాలని ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చవాన్ సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన లింగాపూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మే2న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎంసభకు ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు.

మే డే పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్ రూరల్, ఏప్రిల్ 29: మేడేను విజయవంతం చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడేకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండీ చాంద్‌పాషా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, జె తిరుపతి, రాజగౌడ్, వీరన్న, అఖిల్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కెరమెరి, ఏప్రిల్ 29: మండలకేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహాన్ని బౌద్ధమత గురువు బుద్ధగోష్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్యాంనాయక్, అంబదాస్, మిలింద్, రాజ్‌కుమార్, వినేష్ పాల్గొన్నారు.

జిల్లాలో 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ఆసిఫాబాద్, ఏప్రిల్ 29: జిల్లాలో సోమవారం 43.1డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దహెగాంలో మండలంలో 43.1డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, తిర్యాణిలో 42.4, ఆసిఫాబాద్, పెంచికల్‌పేటలలో 42.0, కాగజ్ నగర్‌లో 41.9, రెబ్బెనలో41.8, కెరమెరిలో 41.7, వాంకిడిలో40.7, కౌటాలలో 40.6డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, ఏప్రిల్ 29: కాగజ్‌నగర్ మండలం అందవెల్లి గ్రామనికి చెందిన బూరం అక్షయ ఆసిఫాబాద్‌లోని మోడల్ స్కూల్‌లో ఎంపీసీ గ్రూపులో జిల్లా టాపర్‌గా రావటంతో సోమవారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆమెను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మంచి ర్యాంకులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి దోతుల శ్రీనివాస్, చన్కపురి గణపతి తదితరులున్నారు.

అర్షద్‌హుస్సేన్‌పై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

బెజ్జూరు, ఏప్రిల్ 29: జిల్లా సహకార అధికారి నుంచి ఎలాంటి ఆర్డర్ కాపీలు లేకపోయినప్పటికీ కోర్టు ఆర్డర్ ఉన్నట్లు పీఏసీఎస్ చైర్మన్‌గా ప్రకటించుకున్న అర్షద్‌హుస్సేన్‌పై సోమవారం ఆ శాఖ కార్యదర్శి సంజీవ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జిల్లా సహకార అధికారినుంచి ఎలాంటి ఉత్తర్వులు అందకపోయినా కార్యాలయంలో ఉద్యో గినైన తనపై దౌర్జన్యం చేసిన అర్షద్ హుస్సేన్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.



అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి: ఐఎన్‌టీయూసీ

శ్రీరాంపూర్, ఏప్రిల్ 29: సింగరేణిలో బొగ్గు ఉత్పత్తితోపాటు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, వేతనాలసలహా మండలి చైర్మన్ బి జనక్‌ప్రసాద్ అన్నారు. నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న ఎంతోమంది యువతీ, యువకులు ఉన్నత సాంకేతిక విద్యను అభ్యసించి ఉన్నారన్నారు. అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసి వాటిని సంస్థలో వినియోగించడంతోపాటు బయటి సంస్థలకు విక్రయించి లాభాలు పొందవచ్చన్నారు. 8వేలమందికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు. రామగుండంలో ఏర్పాటు చేస్తే అన్ని ఏరియాలకు అనుకూలంగా ఉంటుందన్నారు.సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షుడు జెశంకర్‌రావు, కేంద్రనాయకులు గరిగెస్వామి, సీహెచ్ భీంరావు, కలవేనశ్యాం, ఎల్‌శ్రీనివాస్, భీంరవి పాల్గొన్నారు.

గుర్తింపు సంఘానికి గుర్తింపుపత్రం అందజేయాలి

మందమర్రిటౌన్, ఏప్రిల్ 29: సింగరేణిలో గత డిసెంబర్‌లో కార్మికగుర్తింపు సంఘం ఎన్నికలునిర్వహించగా ఏఐటీయూసీ గుర్తింపుసంఘంగా గెలిచించిందని, ఈ యూనియన్‌కు రెండు సంవత్సరాల కాలపరిమితితో కూడిన గుర్తింపుసంఘం పత్రాన్ని వెంటనే అందజేయాలని సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు అల్లిరాజేందర్ పేర్కొన్నారు. సోమవారం ఏరియాలోని కేకే5గనిపై కార్మికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచి ఐదునెలలు కావస్తున్నా ఎందుకు గుర్తింపుపత్రం కోసం యాజమాన్యాన్ని ఏఐటీయూసీ ప్రశ్నించడంలేదన్నారు.

మేడే పోస్టర్ల ఆవిష్కరణ

రెబ్బెన, ఏప్రిల్ 29: బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్ కాస్టులో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేకవిధానాలను అవలంబిస్తోందన్నారు. వెంటనే మానుకోవాలని డిమాండు చేశారు. అలాగే లేబర్‌కోడ్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. వీటి స్థానంలో 44కార్మిక చట్టాలను అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఖైరిగూడ పిట్‌సెక్రటరీ మారం శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జూపాక రాజేష్, కిరణ్ బాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ బోర్డుకు అవకాశం కల్పించండి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 29: తాము గతంలో మెడికల్ బోర్డుకు హాజరైనప్పటికీ ఇన్‌వ్యాలిడేషన్ కాలేదని పలువురు సింగరేణి కార్మికులు పేర్కొన్నారు. ఈ మేరకు వారు ఏఐటీయూసీ అధ్యక్షుడు వి సీతారామయ్య, ప్రధానకార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌కు నస్పూర్‌లో ఆదివారం రాత్రి వినతిపత్రం అందించారు. తాము వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని తెలుపుతూ గతప్రభుత్వ హయాంలో మెడికల్‌బోర్డుకు దరఖాస్తు చేసుకున్నామన్నారు. కానీ దురదృష్టవశాత్తు ఇన్‌వ్యాలిడేషన్ కాలేదన్నారు. ఇన్‌సర్వీస్‌లో ఉన్న కార్మికులందరికి ఒకేసారి మెడికల్ బోర్డు ఏర్పాటు చేయించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, సింగరేణి సీఎండీ ఎన్ బలరాంను ఒప్పించాలని కోరారు. ఎలాంటి నియమ, నిబంధనలు లేకుండా మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ చేసి తమ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కె రాజయ్య, కె వెంకటేశ్వర్లు, కె సత్తయ్య, జె కుమార్, తదితరులున్నారు.

ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు

మందమర్రిటౌన్, ఏప్రిల్ 29: కార్మికవర్గ ప్రయోజనాలే ఏకైకలక్ష్యంగా తమయూనియన్ సింగరేణి వ్యాప్తంగా ట్రేడ్‌యూనియన్ శిక్షణతరగతులకు శ్రీకారం చుట్టిందని ఏఐటీయూసీ మందమర్రి ఏరియాబ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్ పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈశిక్షణ తరగుతలద్వారా కార్మిక చట్టాలు, ఏఐటీయూసీ యూనియన్ చరిత్ర, ప్రాణత్యాగం చేసిన నాయకుల సేవలను వివరిస్తామన్నారు. కార్మికులను చైతన్యం చేసే కార్యక్రమాలకు తమ యూనియన్ పూనుకుంటుందన్నారు. నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్ పాల్గొన్నారు.

ఏటీఎం చోరీకి యత్నించిన వ్యక్తికి జైలు శిక్ష

ఏసీసీ, ఏప్రిల్ 29: రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఏటీఎంలో 2024 మార్చి 17న రాత్రి దొంగతనానికి యత్నించిన నిందితునికి జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నిరోషా సోమవారం శిక్ష విధించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఫతేపూర్ చెందిన గౌరవ్‌మిశ్రా మంచిర్యాలలో ఉంటున్నాడు. డబ్బులు సరిపోకపోవడంతో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఏటీఎంలో దొంగతనానికి యత్నించగా ఆటో డ్రైవర్లు పట్టుకునేందుకు చూడగా పారిపోయాడు. నిందితుడు వదిలి వెళ్లిన బ్యాగులో ఉన్న ఆధార్ కార్డు ద్వారా వివరాలు తెలుసుకుని కోర్టులో ప్రవేశపెట్టగా 45 రోజుల జైలుశిక్ష, రూ.100 జరిమానా విధించారు.

గుడిలో దొంగతానికి పాల్పడ్డ వ్యక్తులకు జైలు శిక్ష

పాత మంచిర్యాల సాయిబాబా ఆలయంలో 2023, సెప్టెంబరు 5 దొంగతనానికి పాల్పడ్డ హన్మకొండకు చెందిన పాశం ప్రణీత్, మహ్మద్ ఉమర్ ఫారూక్‌లకు మంచిర్యాల జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నిరోషా శిక్ష విధించారు. హుండీ పగులగొట్టి అందులో రూ. 40 వేల విలువైన నగదు, కానుకలు, సీసీ కెమెరాల డీవీఆర్‌ను ఎత్తుకెళ్లారు. నేరం రుజువు కావడంతో జడ్జి నేరస్తులకు 7 నెలల 15 రోజుల జైలు శిక్ష, రూ. 400 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

హాజీపూర్, ఏప్రిల్ 29: వేంపల్లి గ్రామానికి చెందిన గునిగంటి విక్రమ్ (38) ఆదివారం రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విక్రమ్ భార్య ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో భార్య చనిపోయిన విషయాన్ని మర్చిపోలేక బాధతో జీవితంపై విరక్తిచెంది ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడితల్లి లక్ష్మీ ఫిర్యాదుమేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐతెలిపారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

హాజీపూర్, ఏప్రిల్ 29 : వేసవి కాలం పూర్తయ్యేంత వరకు జిల్లావ్యాప్తంగా తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకొంటున్నామని అదనపుకలెక్టర్ రాహుల్ అన్నారు. సోమవారం ఎల్లంపల్లిప్రాజెక్టు, మిషన్ భగీరథ ఇంటెక్‌వెల్, గ్రిడ్‌లను మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, మిషన్‌భగీరథ ఈఈ మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యేంతవరకు నీటినిసరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే అధికారుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది

కాసిపేట, ఏప్రిల్ 29: ఇచ్చిన ఆరుగ్యారంటీలను అమలుచేయక సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తున్నాడని బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం రాత్రి కాసిపేట మండలంలో రోడ్‌షో నిర్వహించారు. పార్లమెంట్‌ఎన్నికల్లో సైతం ప్రజలనుమోసం చేసేందుకు దేవుళ్ల ఒట్లు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. మాజీఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, జెడ్పీటీసీ పల్లెచంద్రయ్య, ఎంపీటీసీ రాంచందర్ పాల్గొన్నారు.

మంచిర్యాల టు మహారాష్ట్ర

- ప్రాణహిత మీదుగా మద్యం అక్రమ రవాణా
- ఎన్నికల వేళ ఊపందుకున్న సరఫరా
- పోలీసుల దాడుల్లో అక్రమార్కుల గుట్టు రట్టు


బీమారంలో పట్టుకున్న మద్యం (ఫైల్)


కోటపల్లిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం (ఫైల్)

మంచిర్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ రవాణా ఊపందుకుంది. మంచిర్యాల నుంచి తెలంగాణ సరిహద్దులు దాటి మహారాష్ట్రకు పెద్ద మొత్తంలో మద్యం తరలిపోతోంది. మహారాష్ట్రలో మద్య నిషేధం అమలులో ఉండటంతో వ్యాపారులు కొందరు ఇక్కడి నుంచి గుట్టుచప్పుడు కాకుండా పక్క రాష్ట్రానికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కోటపల్లి మండలంలోని ప్రాణహిత పరివాహక ప్రాంతాల నుంచి మద్యం అక్రమంగా రాష్ట్ర ఎల్లలు దాటుతోంది.

ప్రాణహిత మీదుగా అక్రమ వ్యాపారం

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులను కలుపుతూ ప్రాణహిత నది ప్రవహిస్తోంది. సిండికేటుగా మారిన ఇక్కడి వ్యాపారులు ప్రాణహిత మీదుగా మద్యం తరలిస్తూ పెద్ద మొత్తంలో విక్రయాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రాణహిత సరిహద్దు ప్రాంతమైన కోటపల్లి మండలంలోని అలుగామా, జనగామా, వెంచపల్లి, రాపన్‌పల్లి, తదితర ప్రాంతాలు ప్రాణహిత నది అవతల మహారాష్ట్రను ఆనుకొని ఉండటంతో మద్యం దందా జోరుగా సాగుతోంది. చెన్నూరు ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని వైన్ షాపుల నుంచి అక్రమ మార్గంలో మద్యం మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు సమాచారం. వర్షాకాలంలో సైతం నాటు పడవల్లో మద్యాన్ని నది దాటిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. పార్లమెంటు ఎన్నికల సమయంలో మహారాష్ట్రలో ఓటర్లకు పంపిణీ చేసేందుకు అక్కడి నాయకులు తెలంగాణపై ఆధారపడుతున్నట్లు తెలుస్తోంది.

పెద్ద మొత్తంలో మద్యం స్వాధీనం

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాకు అక్రమంగా తరలిస్తున్న మద్యం ఇటీవల పెద్ద మొత్తంలో పోలీసులకు పట్టుబడింది. నిత్యం పెద్ద మొత్తంలో మద్యం అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్నారన్న సమాచారంతో రామగుండం కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా పెంచారు. కోటపల్లి మండలం అన్నారం గ్రామానికి చెందిన టాటా ఏస్ ట్రాలీ డ్రైవర్ ఒకరు పెద్ద మొత్తంలో మద్యం తరలిస్తున్నాడనే పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్‌శాఖ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఈ నెల 27న బీమారం నుంచి రూ.2 లక్షల విలువగల వివిధ బ్రాండ్లకు చెందిన 25 మద్యం కాటన్లను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వాహనంతో పాటు డ్రైవర్ మహ్మద్‌షరీఫ్, మరో వ్యక్తి తిప్పా రమణయ్యను అదుపులోకి తీసుకున్నారు.

అలాగే 10 రోజుల క్రితం కోటపల్లి పోలీసులు సైతం మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఈ దాడుల సందర్భంగా పోలీసులు రూ.70వేల విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఓ వైపు పోలీసు దాడులు జరుగుతున్నా, వారి కళ్లుగప్పి పెద్ద ఎత్తున మద్యాన్ని అక్రమార్కులు ప్రాణహిత నది దాటిస్తున్నట్లు తెలుస్తోంది.

నిఘా ముమ్మరం చేశాం...

:రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్



జిల్లా నుంచి పెద్ద మొత్తంలో మద్యం మహారాష్ట్రకు తరలి వెళ్తుండటంపై టాస్క్‌ఫోర్స్ బృందాలతో నిఘా ముమ్మరం చేశాం. మద్యం అక్రమ రవాణా అవుతున్న సమాచారం మేరకు ప్రస్తుతం దాడులు జరుపుతున్నాం. రెండు నెలల వ్యవధిలో జరిపిన దాడుల్లో పెద్ద మొత్తంలో మద్యం పట్టుబడగా, పలు కేసులు నమోదు చేశాం. మద్యం అక్రమ రవాణా చేయడం చట్ట విరుద్ధం. పోలీసు బృందాలను అప్రమత్తం చేయడం ద్వారా అక్రమార్కులపై కఠిన చర్యలు చేపడతాం.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

హాజీపూర్, ఏప్రిల్ 29: మండలంలోని టీకనపల్లి, పెద్దంపేట, దొనబండ, కర్ణమామిడి, పడ్తన్‌పల్లి, హాజీపూర్ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ప్రచారం నిర్వహించారు. హాజీపూర్‌లో రాత్రి నిర్వహించిన కార్నర్‌మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణను భారీమెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దండేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. మ్యాదరిపేట, మదాపూర్ గ్రామా లకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపి, రాష్ట్రాన్ని పదేళ్ల పాలిం చిన బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను మోసగించాయ న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. భీమయ్య శ్రీనివాస్, సంతోష్, వెంకటేష్ ఉన్నారు.


ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సమక్షంలో పార్టీ చేరిన నాయకులు

బీజేపీలో చేరిన పెద్దపల్లి ఎంపీ


ఎంపీ వెంకటేశ్‌నేతకు బీజేపీ కండువా కప్పుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

మంచిర్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బోర్లకుంట వెంకటేశ్‌నేత కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, మురుగన్‌లు బీజేపీకండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. 2018పార్లమెంట్ ఎన్నికల సమయంలో వెంకటేశ్‌నేత కాంగ్రెస్‌నువీడి బీఆర్ఎస్‌లోచేరి ఎంపీగా గెలుపొందారు. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ టికెట్ వచ్చే అవకాశాలు లేకపోవడంతో ఫిబ్రవరి 26న సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

మే డేను విజయవంతం చేయాలి

మంచిర్యాలకలెక్టరేట్, ఏప్రిల్29: సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో మేడేపోస్టర్లను ఐఎఫ్‌టీయూ నాయకులు సోమవారం విడుదల చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్రనాయకులు బ్రహ్మానందం మాట్లాడుతూ కార్మికవర్గం హక్కుల కోసం పోరాడి అమరులైన చికాగో అమరవీరులకు నివాళులర్పిస్తూ మేడేను నిర్వహిస్తున్నామన్నారు. చాంద్‌పాషా,శ్రీనివాస్, జాఫర్, మల్లయ్య, సాంబన్న, సంతోష్, అనిల్, అరుణ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులహక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు పడాల రామన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ పేర్కొన్నారు. కాలేజీరోడ్డులో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు.

ఏసీసీ: మంచిర్యాలమున్సిపల్‌కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘం గౌరవా ధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ మే డే పోస్ట ర్లను మున్సిపల్ కార్యాలయం ఆవరణలో విడుదలచేశారు. వర్కింగ్‌ప్రెసిడెంట్ శ్యాంకుమార్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, రామస్వామి పాల్గొన్నారు. మున్సిపల్‌కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పోస్టర్లను విడుదలచేశారు.

కన్నెపల్లి: మండలకేంద్రంలో సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మే డే కరపత్రాలను విడుదల చేశారు.

వేడుకల్లో కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతంచేయాలని కోరారు. కోడిపె వెంకటేష్, రెడ్డి చరణ్, మనోహర్, భీమేష్, గణేష్, పాల్గొన్నారు.

తాండూర్: మాదారంటౌన్‌షిప్‌లో ఐఎఫ్‌టీయూ నాయకులు మేడే పోస్టర్లను విడుదల చేశారు. సంఘంఉపాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మేడేను విజయవంతం చేయాలని కోరారు. బుచ్చన్న, నాందేవ్, వినోద్, రాజ్‌కుమార్, సైలాబ్, భరత్‌కుమార్, శకుంతల, చంద్రమ్మ, లక్ష్మీ, తిరుపతమ్మ, ఓదమ్మ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలు బహిష్కరించండి

మావోయిస్టు కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్

మంచిర్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో జరుగుతున్న 16వ లోక్‌సభ ఎన్నికలను బహిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు) సింగరేణి కోల్ బెల్ట్ కమిటీకార్యదర్శి ప్రభాత్ సోమవారం విడుదల చేసిన ఒక లేఖలో పిలుపునిచ్చారు. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు బీజేపీని, దానితోఅంటగడుతున్న పార్టీల న్నింటినీ తరిమి వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికార,ప్రతిపక్షపార్టీలన్నీ ప్రజలను మోసగించడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నాయని విమర్శించారు. 2023నవంబరులో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో పాలకపార్టీలన్నీ ఓట్లకోసం చేసిన తరహాలోనే లోక్‌సభ ఎన్నికల్లో కూడా ధనబలం, మద్యంతోపాటు కుల, మత రాజకీయాలతో సిద్ధపడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో పార్లమెంట్ ఎన్నికలు దళారీ నిరంకుశత్వాన్ని చట్టబద్ధంచేసి, దాన్ని పటిష్టంచేసే లక్ష్యంతో నిర్వహిస్తున్నారన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనేది వట్టి బూటకమని, కార్పొరేట్లకు, సామ్రాజ్యవాదులకు సేవకులుగా పనిచేయడానికి పాలకవర్గాలు అధికారం కోసం బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్‌నాయకత్వంలోని ఇండియా కూటములు పోటీపడుతున్నాయన్నారు. పదేళ్ల మోదీపాలనలో మధ్యయుగం నాటి ఫ్యూడల్ నిరంకుశత్వ ఫాసిజాన్ని అమలుచేస్తూ దేశాన్ని ప్రమాదకరమైన సంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి అధికారం చేపట్టే లక్ష్యంతో ఇండియా కూటమి ఏర్పడిందని, మొట్టమొదటదేశంలో ప్రపంచీకరణకు పునాదులు వేసిన కాంగ్రెస్ మరోసారి ప్రజలను దగా చేయడానికి, అధికారం కోసం ఆరాటపడుతోందని పేర్కొన్నారు. ప్రజల రాజ్యాధికారాన్ని సాధించుకోవడానికి నూతన ప్రజాస్వామికవిప్లవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సరైన వైద్యం అందని ద్రాక్షే

- నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు బలి
- రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులు
- వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన
- అడపాదడపా ఉన్నతాధికారుల తనిఖీలు



కాగజ్‌నగర్, ఏప్రిల్ 29: నియోజకవర్గంలో ప్రజలకు సరైన వైద్యం అందని ద్రాక్షే అవుతోంది. కాగజ్‌నగర్ పట్టణంలో కొంతమంది ప్రయివేటు వైద్యుల నిర్లక్ష్యంగా కారణంగా రోగుల ప్రాణాలు హరీమంటున్నాయి. అనుభవమున్న వైద్యులు లేకనో మరే కారణమో తెలియదు కానీ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరితే డాక్టర్లు తెలిసిన వైద్యం చేసి చేతులు దులుపుకుంటున్నారు. పరిస్థితి విషమిస్తే తమతోకాదని పెద్దాసుపత్రికి వెళ్లాలని పేర్కొంటున్నారు. రెండ్రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన సంఘటననే దీనికి నిదర్శనం.

కాగజ్‌నగర్ నవ్‌గాంబస్తీకి చెందిన బాలింత శ్వేత(27)కు ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావటంతో పెట్రోలు పంపు ఏరియాలోని ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి గర్భంలో శిశువు చనిపోయినట్టు నిర్ధారించారు. సాయంత్రం ఆపరేషన్ చేసి మృతశిశువును బయటికి తీశారు. అయితే శ్వేత పరిస్థితి విషమించటంతో ఆసుపత్రిలోని వైద్యులు చేతులెత్తేశారు. మెరుగైనవైద్యం కోసం మంచిర్యాలకు తరలించాలని కుటుంబీకులకు సూచించారు. అనంతరం ఆసుపత్రికి తాళం వేశారు. మంచిర్యాలకు తరలించగా.. బాలింత అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన వైద్యుల పట్ల చర్యలు తీసుకోవాలని కోరుతూ శ్వేత మృతదేహంతో రాత్రి 10.30గంటల నుంచి ధర్నాకు దిగారు. రెండు గంటలు నిరీక్షించిన కూడా డాక్టర్లు స్పందించక పోవటంతో కోపోద్రిక్తులైన కుటుంబ సభ్యులు రోడ్డుపై మృతదేహాన్ని పెట్టి రాస్తారోకో చేశారు. దాదాపు నాలుగు గంటలపాటు రాస్తారోకో చేయటంతో దాదాపు ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రోగుల ప్రాణాలకు విలువే లేకుండా పోతోందని పలువురు వైద్యుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రంగం ప్రవేశం చేసి పరిస్థితి సముదాయించి రాస్తారోకోను విరమింపజేశారు.


శ్వేత(ఫైల్)

ఇదే విధంగా ఎనిమిది నెలల క్రితం కూడా మరో ఆసుపత్రిలో ఒక బాలుడికి వ్యాధితో సంబంధం లేకుండా వైద్యుడు చికిత్స చేశాడు. పరిస్థితి విషమించటంతో సంబంధిత డాక్టర్ బాలుడిని మంచిర్యాలకు తరలించారు. మంచిర్యాల వెళ్లిన తర్వాత అక్కడి డాక్టర్లు పరీక్షించి బాలుడు మృతి చెందినట్టు నిర్ధారించారు. రెండేళ్లక్రితం కూడా ఆపరేషన్ చేసిన బాలింత కుట్ల నుంచి ఆగకుండా రక్తం వస్తుండటంతో కూడా అత్యవసరంగా మంచిర్యాలకు తరలించారు. ఈసంఘటనలో కూడా బాలింత మృతి చెందింది. ఇటువంటి వైద్యుల నిర్వాకంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.


ఆసుపత్రి ఎదుట ఆందోళన చేస్తున్న శ్వేత కుటుంబ సభ్యులు

అనుభవజ్ఞులైన సిబ్బంది ఉండాలి..

వాస్తవంగా ప్రయివేటు క్లినిక్ నడపాలంటే ఖచ్చితంగా అర్హత, అనుభవం గల జీఎన్ఎం, ఏఎన్ఎం, ల్యాబ్‌టెక్నీషియన్, ఆపరేషన్ టెక్నీషియన్ స్టాఫ్ సిబ్బంది ఉండాలి. వీరి వివరాలు కూడా జిల్లా కేంద్రంలోని అధికారులకు ఆసుపత్రి యాజమాన్యం అందజేయాల్సి ఉంటుంది. అయితే పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రుల్లో పూర్తి వసతులు లేకున్నా కూడా అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసి లక్షల్లో సంపాదిస్తున్నారని పలువురు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రయివేటు ఆసుపత్రులపై ప్రత్యేక నిఘా పెట్టి వసతులు, రోగులకు చేస్తున్న పరీక్షలు, ఫీజుల వివరాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం ఆసుపత్రులను నిర్వహించాలి..

సీతారం, జిల్లా వైద్యాధికారి

ప్రయివేటు ఆసుపత్రులను నిబంధనల ప్రకారం నిర్వహించాల్సి ఉంటుంది. ఫిర్యాదులు వచ్చిన వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ జరుపుతున్నాం. రెండ్రోజుల క్రితం జరిగిన సంఘటన విషయంలో కూడా అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

బెజ్జూరు, ఏప్రిల్ 29: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. సోమవారం మండలంలోని పాపన్నపేట, గబ్బాయి, తలాయి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వందరోజుల్లో కేంద్రప్రభుత్వం నుంచి రూ.100కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీగా గొడెం నగేష్‌ను గెలిపించినట్లయితే ఇద్దరం సిర్పూర్ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. అయిదేళ్లలో కేంద్రంనుంచి రూ.1800 కోట్లుతెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామ న్నారు. పెంచికలపేట వద్ద రెండోవంతెన నిర్మాణానికి రూ.18కోట్లు, బెల్లంపల్లి-గడ్చిరోలి మధ్య రహదారి నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాగజ్‌నగర్-గడ్చిరోలి జిల్లా వార్సా స్టేషన్ వరకు రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, మనోహర్‌గౌడ్, వసీఖాన్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రంసక్కును అధికమెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని వివిధగ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అజయ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ పెంటు, మాజీసర్పంచ్ కిష్టు, అశోక్, రాకేష్, కమలాకర్, శైలైష్, సత్యనారాయణ, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


వాంకిడిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

బీఆర్ఎస్‌దే విజయం..


పెంచికలపేట/చింతలమానేపల్లి: ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు ఖాయమని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సోమవారం పెంచికలపేట మండలంలోని మొర్లిగూడ, జిల్లెడ గ్రామాల్లో, చింతలమానేపల్లిలో బీఆర్ఎస్‌పార్టీ గ్రామస్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లపాలనలో కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చిన్నన్న, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

సిర్పూర్(యు): మండలంలోని బండేయేర్, ముంజీగూడ, పంగడి తదితర గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీటీడీఏ మండల అధ్యక్షుడు కుమ్ర భీంరావు ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సక్కు కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశలో పయనించాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల జిల్లా వార్తలు

5 | మంగళవారం 30 ఏప్రిల్ 2024

నగదు పట్టివేత

దండేపల్లి, ఏప్రిల్ 29: గూడెం చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఎస్‌టీ టీం సభ్యులు, పోలీసులు సోమవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఇద్దరు వ్యక్తుల నుంచి రూ. 1,25,200 నగదును పట్టుకున్నట్లు ఎస్సై భూమేష్ తెలిపారు. జగిత్యాల జిల్లా రాయపట్నం నుంచి మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట వైపు నకు వాహనాల్లో ప్రయాణిస్తున్న తిరుపతి వద్ద రూ.50,200, శ్రీనివాస్ వద్ద రూ.75వేల నగదుకు సంబంధించిన సరైన అధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఎస్‌టీ టీమ్ ఇన్‌చార్జి విజయ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఏఎస్సైలు రాజేందర్, రాములు ఉన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ బరిలో 42 మంది

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణలు
- ఏడుగురు అభ్యర్థుల ఉపసంహరణ
- తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్‌లో అభ్యర్థుల పేర్లు
- వచ్చే నెల 13న పోలింగ్



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 42 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసే నాటికి ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. ఈ నియోజకవర్గానికి మొత్తం 63 మంది అభ్యర్థులు 109 సెట్లలో నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో 14 మంది అభ్యర్థులకు చెందిన 23 నామినేషన్ సెట్లను తిరస్కరించారు. మిగిలిన 49 మంది అభ్యర్థు ల్లో ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులు గవ్వల శ్రీకాంత్, జాడి బాల్ రెడ్డి, మోటం రవీందర్, జుమ్మిడి గోపాల్, జాడి ప్రేమ్ కుమార్, దుర్గం సమ్మయ్య, దాగం సుధారాణి తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 42 మంది పోటీలో ఉన్నారు. ఇందులో ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు బీఎస్పీ, ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. గడిచిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 మంది అభ్యర్థులు పోటీ పడగా, ఇప్పుడు ఆ సంఖ్య రెండింతలు దాటింది. దీంతో ఒక్కో పోలింగ్ బూతులో మూడు ఈవీఎంలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

42 మంది అభ్యర్థులతో పాటు ఒకటి నోటాకు కేటాయించనున్నారు. అలాగే బ్యాలెట్‌లో ముందుగా గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, ఆ తర్వాత గుర్తింపు పొం దిన రాష్ట్ర పార్టీలు, ఆ తర్వాతి వరుసలో రిజిష్టర్డు జాతీయ, రాష్ట్ర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు తెలుగు అక్షరమాల క్రమంలో బ్యాలెట్‌లో చేర్చి గుర్తులను కేటాయించారు. దీంతో ఎన్నికల ప్రచారం ఊ పందుకోనున్నది. ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేస్తూ గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటి ప్రచారం చేయిస్తున్నారు. ప్రచార రథాలను తిప్పుతూ ప్రచారం చేస్తున్నారు. వచ్చే నెల 13న ఎన్నికల పోలింగ్ జరగనున్నది.

పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే..

1. ఇరుకుల్ల రాజయ్య - బీఎస్పీ - ఏనుగు
2. ఈశ్వర్ కొప్పుల - బీఆర్ఎస్ - కారు
3. వంశీకృష్ణ గడ్డం - కాంగ్రెస్- చేతి
4. శ్రీనివాస్ గొమాసే - బీజేపీ - కమలం పువ్వు
5. ఇరుగురాల బాగ్యలక్ష్మి - పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా
6. అంబోజు సుమలత - అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ
7. కనకయ్య ముల్కల- సోషలిస్టు పార్టీ ఇండియా
8. కాశి సతీష్ కుమార్ - యాంటి కరప్షన్ డెమొక్రటిక్ పార్టీ
9. కంది చందు - రాష్ట్రీయ మానవ్ పార్టీ
10. చిలుక ఆనందర్ - యువతరం పార్టీ
11. దుర్గం సంతోష్ - ప్రజా రాజ్య సమితి
12. రాంచందర్ నిచ్చకోల - దళిత బహుజన పార్టీ
13. మొలుగు వెంకటేశ్ - న్యూ ఇండియా పార్టీ
14. మోతె నరేశ్ - ప్యూపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా
15. రమేష్ మంద - ధర్మ సమాజ్ పార్టీ
16. వేణుగోపాల్ మొయ్యి - బహుజన్ ముక్తి పార్టీ
17. అక్కపాక తిరుపతి - స్వతంత్ర
18. అర్నకొండ రాజు - స్వతంత్ర
19. ఇరికిల్ల రాజేష్ - స్వతంత్ర
20. కట్కూరి సందీప్ - స్వతంత్ర
21. కాదాసి శేఖర్ - స్వతంత్ర
22. కుర్మ మహేందర్ - స్వతంత్ర
23. కొంకటి లింగమూర్తి - స్వతంత్ర
24. గడ్డం మారుతి - స్వతంత్ర
25. చందనగిరి శ్రీనివాస్ - స్వతంత్ర
26. జూపాక కిరణ్ - స్వతంత్ర
27. తాళ్లపల్లి నరేష్ - స్వతంత్ర
28. దాగం శ్రీనివాస్ - స్వతంత్ర
29. దుర్గం రాములు - స్వతంత్ర
30. దూడ మహిపాల్ - స్వతంత్ర
31. నరేష్ జనగామ - స్వతంత్ర
32. నవీన్ నూకల - స్వతంత్ర
33. బూడిద తిరుపతి - స్వతంత్ర
34. బొట్ల చంద్రయ్య - స్వతంత్ర
35. మామిడిపల్లి బాపయ్య - స్వతంత్ర
36. ముల్కల్ల రాజేంద్రప్రసాద్ - స్వతంత్ర
37. మేకల అక్షయ్ కుమార్ - స్వతంత్ర
38. రాజేశం రాచర్ల - స్వతంత్ర
39. రాజ్ కుమార్ దుర్గం - స్వతంత్ర
40. రాముల కార్తీక్ - స్వతంత్ర
41. డాక్టర్ వసర్ల నతానియల్ - స్వతంత్ర
42. శ్రీనివాస్ పంటుకల - స్వతంత్ర

భవిష్యత్తుపై ఆశతో జీవించాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

శ్రీరాంపూర్, ఏప్రిల్ 29: విద్యార్థులు పాస్, ఫెయిల్‌తో సంబంధం లేకుండా భవిష్యత్తుపై ఆశతో జీవించాలని ఎస్ఐ సంతోష్ అన్నారు. స్థానిక ఉజ్వల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదువు ముఖ్యమైందని, జీవితం అంతకంటే ముఖ్యమైందనే విషయం గుర్తించాలన్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు ఎంతో మంది తరువాత ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నత స్థానాలను అధిరోహించారని గుర్తు చేశారు. చిన్న విషయానికే జీవితాన్ని ముగించుకోవద్దని, తల్లిదండ్రులకు శోకాన్ని మిగల్చవద్దని హితవు పలికారు. ఏమైనా సమస్యలుంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలు, సీనియర్లను సంప్రదించి పరిష్కరించుకోవాలని, అవసరమైతే నేరుగా పోలీసులను కలువవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ శుద్ధ జలం అందించాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 29 : శ్రీరాంపూర్ ఏరియాలో నివసించే కార్మిక కుటుంబాలకు శుద్ధ జలం అందించేలా ఏర్పాట్లు చేయాలని టీబీజీకేఎస్ నాయకులు కె. సురేందర్ రెడ్డి, పెట్టం లక్ష్మణ్, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, సాదుల భాస్కర్, మైపాల్‌రెడ్డి, రాజు నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో క్రిష్ణకాలనీ, నస్పూర్ కాలనీలో ఆర్‌వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారన్నారు. రెండింటితో అందరికీ నీరు అందడం లేదన్నారు. శ్రీరాంపూర్, సీసీసీలో ఆర్‌వో వాటర్ ప్లాంట్లు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాలలో కార్మికులకు అందుబాటులో ఆర్‌వో ప్లాంట్లు ఏర్పాటు చేసి, సెలవులతో సంబంధం లేకుండా 8 గంటల నుంచి 12 గంటల పాటు శుద్ధమైన తాగునీరు అందించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

సెక్యులర్ రైటర్స్ ఫోరంపై దాడి సరికాదు

ఏసీసీ, ఏప్రిల్ 29 : వరంగల్‌లోని కాకతీయ యూనివర్శిటీలో లౌకిక విలువలు, సాహిత్యం అనే అంశంపై సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో ఏబీవీపీ, ఇతర సంఘ్ పరివార్ శక్తులు చొరబడి దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు జయకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛలో భాగంగా అభిప్రాయాలను పంచుకోవడానికి సమావేశమైన కవులు, రచయితలు, మేధావులపై దాడి చేయడం దారుణమన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రేపటి నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

ఏసీసీ, ఏప్రిల్ 29: జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని మే 1వ తేది నుంచి నిర్వహించనున్నట్లు క్రీడల శాఖ అధికారి కీర్తి రాజ్‌వీరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆధారంగా పది క్యాంపులను గ్రామీణ క్రీడాకారులకు ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. గ్రామీణ క్రీడాకారులకు కన్నెపల్లి, అస్నాద, కలమడుగు, కాసిపేట, అంకుశం, చిన్నబూద, జైపూర్, బెల్లంపల్లి, తాళ్లగురిజాల, పోలంపల్లిలో క్రీడా శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పట్టణ ప్రాంత క్రీడాకారుల కోసం ఆరు క్యాంపులను మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, చెన్నూరులోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో బాక్సింగ్, అథ్లెటిక్స్, వాలీబాల్, కరాటే, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, తైక్వాండో, వుషూ సెపక్ తక్రా, హ్యాండ్ బాల్ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 9963539234లో సంప్రదించాలన్నారు.

స్కాట్లాండ్ తెలుగు సంఘం అధ్యక్షుడిగా నస్పూర్ వాసి



ఉదయ్ కుమార్

నస్పూర్, ఏప్రిల్ 29: తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్ అధ్యక్షుడిగా నస్పూర్‌కు చెందిన కుచాడి ఉదయ్ కుమార్ ఎన్నికయ్యారు. నస్పూర్ కాలనీలో నివాసం ఉండే సింగరేణి కార్మికుడు కుచాడి మనోహర్ రావుస్వ రూప కుమారుడు ఉదయ్ కుమార్ 2007లో ఎడిన్‌బర్గ్ వెళ్లారు. చదువు పూర్తి చేసుకుని సాఫ్ట్‌వేర్ ఉద్యోగం రావడంతో అక్కడే స్థిరపడ్డారు. ఈనెల 28న రాత్రి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడిగా ఉదయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. స్కాట్లాండ్‌లో స్థిరపడిన తెలుగు వాళ్ళ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న ప్రతాప్

భీమారం, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని మాదన్నగూడెంలో 20 రోజులుగా జరుగుతున్న ఉష్కమల్ల చిన్న పోశం మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. మొత్తం 32 టీంలు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ 11 విన్నర్స్ జట్టు, ఆర్ఎస్ఆర్ భీమారం జట్ల మధ్య జరగగా 11 విన్నర్స్ జట్టు విజేతగా నిలిచింది. మంచిర్యాలకు చెందిన న్యాయవాది కేవీ ప్రతాప్ విన్నర్ జట్టుకు రూ.15 వేలు, రన్నర్ రూ.10 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీయడానికి శ్రీనివాస్, పున్నంచంద్, శివలు టోర్నమెంట్ నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని తెలుసుకున్న పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డంవంశీ కృష్ణ క్రీడాకారులను అభినందించారు. మాజీ సర్పంచు గడ్డెరాంరెడ్డి, పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

కోటపల్లి, ఏప్రిల్ 29 : రాపనపల్లి గ్రామంలో సోమవారం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసే కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వార్డు సభ్యులు మల్లయ్య, సంతోష్, సుభాష్, సంతోష్‌మహేష్, సందీప్, అజయ్, రాజన్న తదితరులు బీజేపీలో చేరగా దుర్గం అశోక్ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు నాగేశ్వర్‌రావు, మంత్రి రామయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకటనర్సయ్య, సమ్మయ్య, లక్ష్మణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

లైట్ బీర్లు అందుబాటులో ఉంచండి

మంచిర్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): బీర్లు దొరకక ఇబ్బందులు పడుతున్నామని తాగుబోతుల సంక్షేమ సంఘం పేరిట కొత్రంగి తరుణ్ అనే వ్యక్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని వైన్స్, బార్ షాపుల్లో లైట్ బీర్లు లభ్యం కావడం లేదన్నారు. కింగ్ ఫిషర్ లైట్ బీర్లను అన్ని వైన్స్, బార్లలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఏప్రిల్ 29: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరిగే లోక్‌సభ ఎన్నికల విధులను అధికారులు బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎన్నికల అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రాహుల్, మోతిలాల్‌లతో కలిసి హాజరై మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులను నిర్వహించాలన్నారు. పోలింగ్ రోజు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల విషయంలో ఇబ్బందులు తలెత్తితే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ఉంటుందన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు హరికృష్ణ, మధులు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ల పని తీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్ర మంలో ఆర్డీవో రాములు, ప్రత్యేక ఉప పాలన అధికారి చంద్రకళ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

చెన్నూరు నియోజకవర్గంలో పెరిగిన ఓటర్లు

- 1,93,778 మంది ఓటర్లు, 227 పోలింగ్ కేంద్రాలు



చెన్నూరు, ఏప్రిల్ 29: చెన్నూరు నియో జకవర్గంలో ఓటర్లు పెరిగారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ పేర్కొన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 1,88,283 మంది ఓటర్లు ఉండగా ఇప్పుడు 1,93,778 మంది ఓటర్లు ఉన్నారు. అసెం బ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే 5495 మంది ఓటర్లు కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. నియోజకవర్గంలోని మందమర్రి, జైపూర్, భీమారం, చెన్నూరు, కోటపల్లి మండలాల్లో మొత్తం 227 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు.

- మందమర్రి మండలంలో 79,052 మంది ఓటర్లు ఉండగా పురుషులు 39,234 మంది, స్త్రీలు 39,814 మంది, ట్రాన్స్ జెండర్లు నలుగురు, 90 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- జైపూర్ మండలంలో 29,937 మంది ఓటర్లు ఉండగా పురుషులు 14,956 మంది, స్త్రీలు 14,980 మంది, ట్రాన్స్ జెండర్లు ఒకరు, 35 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- భీమారం మండలంలో 12,864 మంది ఓటర్లు ఉండగా పురుషులు 6323 మంది, స్త్రీలు 6541 మంది, 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- చెన్నూరు మండలంలో 45,393 మంది ఓటర్లు ఉండగా పురుషులు 22350 మంది, స్త్రీలు 23043 మంది, 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- కోటపల్లి మండలంలో 26530 మంది ఉండగా పురుషులు 13156 మంది, స్త్రీలు 13374 మంది, ట్రాన్స్ జెండర్లు ఇద్దరు, 33 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నియోజకవర్గంలో పురుషులు 96019 మంది, స్త్రీలు 97752 మంది, ట్రాన్స్‌జెండర్లు ఏడుగురు ఉన్నారు. నియోజకవర్గంలో మహిళా ఓటర్ల సంఖ్యనే ఎక్కువగా ఉంది.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

భీమారం, ఏప్రిల్ 29: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ పేర్కొన్నారు. సోమవారం మద్దికల్, కొత్తపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టుకోవాలని, తప్ప తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కేంద్రాల నిర్వహకులు, రైతులు భాస్కర్‌రెడ్డి, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోల్ చిట్టీల బహిష్కరణ

కోటపల్లి, ఏప్రిల్ 29 : తమ సమస్యలు పరిష్కరించే వరకు ఓటు వేయ మని తీర్మానించిన మండలంలోని రాజారాం గ్రామస్థులు సోమవారం పోల్ చిట్టీలను బహిష్కరించారు. బీఎల్‌వోలు పోల్ చిట్టీల పంపిణీకి గ్రామానికి వెళ్లగా తాము పోల్ చిట్టీలు తీసుకునేది లేదని ఓట్లు వేసేది లేదని ఖరాఖండిగా చెప్పారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కనీసం రహదారి నిర్మాణం అయినా పూర్తి చేయాలని అప్పటి వరకు ఎన్నికల్లో పాల్గొనేది లేదని ఓట్లు వేసేది లేదని తేల్చారు. దీంతో చేసేదేం లేక బీఎల్‌వోలు తిరుగు ప్రయాణమయ్యారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యం



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వివేక్

చెన్నూరు, ఏప్రిల్ 29: కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. దుగ్నేపల్లి, సుందరసాల, ముత్తరావుపల్లి, పొక్కూరు, కొమ్మెర గ్రామాల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ రాజిరెడ్డి, రవి, బాపగౌడ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని 14, 15 వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు, ప్రస్తుత మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. పిన్నింటి రఘునాథరెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, గోపతి రాజయ్య, జంగం కళ, నాయకులు అబ్దుల్ అజీజ్, పాల్గొన్నారు.

దండేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారం టీ పథకాలను అమలు చేస్తామని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతపల్లి, తానిమడుగు పంచాయతీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం, బేహరన్‌గూడలో ఉపాధి హామీ కూలీల వద్ద వెళ్లి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను త్వరలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

జిల్లాలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత

మంచిర్యాల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం 44.5 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. చెన్నూరు మండలం కొమ్మెరలో 44.5, జన్నారం 44.4, భీమారం 44.3, నస్పూరు 44.0, కాసిపేట, హాజీపూర్ 43.7, లక్షెట్టిపేట, కోటపల్లి 43.3 డిగ్రీలు, దండేపల్లి 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

వడదెబ్బతో ఉపాధిహామీ కూలీ మృతి

భీమిని, ఏప్రిల్29: చిన్నగుడిపేట గ్రామానికి చెందిన పంబాల నాగయ్య (74)అనే ఉపాధిహామీ కూలీ సోమవారం ఉదయం వడదెబ్బతో మృతి చెందాడు. గ్రామ శివారులో పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పాడు. తోటి కూలీలు ఇంటికి తీసుకొని వచ్చే సరికి మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

● ఒక బావి.. 9 మోటార్లు



దండేపల్లి, ఏప్రిల్ 29: ఎండలు మండుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బావులు అడుగంటి పోతున్నాయి. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గూడెంలో ఓ ప్రభుత్వ బావిలో నీళ్ల కొంత మేర ఉన్నాయి. దీంతో గ్రామస్థులు కొందరు బావికి 9 మోటార్లు బిగించుకొని నీటి కష్టాల నుంచి గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నారు.